ఉమ్రాయాత్రీకుడికి ఘన సన్మానం

నవతెలంగాణ - మహబూబ్ నగర్

మక్కా షరీఫ్ ఉమ్రా యాత్రకు వెళుతున్న జిల్లా కేంద్రానికి సీనియర్ జర్నలిస్ట్ మక్బూల్ పాషా ను సోమవారం స్థానిక ఉర్దూ మీడియా సెంటర్ లో తోటి జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఉమ్రాయాత్ర చేయడానికి అవకాశం రావడం ఎంతో అదృష్టమని అన్నారు. మక్కా, మదీనాలో జిల్లా ప్రజల క్షేమం కోసం దువా చేయాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు ఈసాఅమోది, సీనియర్ ఉర్దూ జర్నలిస్టులు అహద్ సిద్దిక్, షాబుద్దీన్, తఖీ హుస్సేన్, అలీం సిద్ధిఖీ, జాఫర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఎంఐఎం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జాబిర్ బిన్ సయీద్ తన నివాసంలో జర్నలిస్టు మక్బూల్ పాషా ను సన్మానం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ యువత విభాగం జిల్లా అధ్యక్షుడు జాకీర్ అడ్వకేట్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 9 మే 2023

నేడు పగిడ్యాల నుంచి 'పల్లెబాట'

నవతెలంగాణ-గండీడ్

మండలపరిధిలోని పగిడ్యాల గ్రామంనుంచి పల్లె బాట కార్యక్రమం మొదలై మూడు రోజులు కొనసాగుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వారు తెలిపారు. మొదటి రోజు పగిడ్యాల,బల్సర్ కొండ,కొండాపూర్, పంచాంగల్ తండ,మన్సూర్ పల్లి,సల్కర్ పేట్, చెన్నాయి పల్లితండా,రెడ్డిపల్లి తో మొదటి రోజు ముగిస్తుందని తెలిపారు కార్యక్రమానికి మండల ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు, అధికారులు వివిధ గ్రామ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

సిట్టింగ్ అభ్యర్థుల్లో గుబులు

- సిఎం ప్రకటనతో ఎమ్మెల్యేల్లో అలజడి
- ఉమ్మడి జిల్లాలో నలుగురిపై ప్రజాదరణ కరువు
- కల్వకుర్తిలో బాలాజీ సింగ్‌కు అనుకూల వాతావరణం



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరు నెలల క్రితం సిట్టింగ్ అభ్యర్థులందరికీ టికెట్లు వస్తామని చెప్పారు. దీంతో అప్పట్లో ఎమ్మెల్యేలంతా ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా టీఆర్ఎస్ సర్వసభ్య సమావేశంలో బీఆర్ఎస్ అధినేత అన్న మాటలు శ్రేణుల్లో గుబులు లేపుతున్నాయి.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరు నెలల క్రితం సిట్టింగ్ అభ్యర్థులందరికీ టికెట్లు వస్తామని చెప్పారు. దీంతో అప్పట్లో ఎమ్మెల్యేలంతా ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా టీఆర్ఎస్ సర్వసభ్య సమావేశంలో బీఆర్ఎస్ అధినేత అన్న మాటలు శ్రేణుల్లో గుబులు లేపుతున్నాయి. ఈమధ్య కాలంలో ఎక్కువ మంది ప్రజాభిప్రాయం కోల్పో తున్నారు. పరిస్థితులు చక్కదిద్దుకోకుంటే వచ్చే ఎన్నికల్లో సీటు దక్కదని తేల్చి చెప్పారు. దీనికి తోడు పంచాయితీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సర్వేలో సైతం ఉమ్మడి జిల్లాలో నలుగురు తిరిగి ఎన్నికల్లో గెలిచే అవాకాశాలు లేవని తేలిందన్నారు.సర్వే ఏదైనా ఈసారి ప్రజల మనుషుల్లో లేకుంటే టికెట్ ఇవ్వబోమనే సంకేతాలు వీరి గుండెల్లో రైళ్ల పరిగెతిస్తున్నాయి.

ఈసారి బీఆర్ఎస్‌పై ఎదురు గాలి వీస్తోందని తెలుస్తోంది. కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రజలకు దూరం అయ్యారు. ప్రతిపక్ష నాయకుడికి వచ్చినంత మంది అయినా..ఆయన సమావేశాలకు రావడం లేదు. ప్రభుత్వ పథకాల అమలులో ఆయన పూర్తిగా వెనకబడి పోయారనే ప్రచారం ఉంది. ఇందుకు తోడు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలిచిన జైపాల్ యాదవ్, టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారు ఈ నియోజకవర్గం నుంచి ఎక్కువ మంది ఉన్నారు. జడ్పీ వైఎస్ చైర్‌పర్సన్ బాలాజీ సింగ్ ఠాకూర్ ,గోలి శ్రీనివాస్‌రెడ్డి మొదటి నుంచి టీఆర్ఎస్ బలోపేతానికి పనిచేస్తున్నారు. జైపాల్‌యాదవ్‌ను టికెట్ల ఎంపికలో బీసీ ప్రాతిపాధికన తీసుకున్నారు. ఇప్పుడాయనకు ప్రజాధారణ కరువయ్యింది. దీంతో అదే బీసీకి చెందిన జడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీ సింగ్‌కు అవకాశమిస్తే..భారీమేజార్టీతో గెలిచే అవకాశా లున్నాయి.కసిరెడ్డి నారాయణరెడ్డి,గోలి శ్రీనివాస్‌రెడ్డిలు ఇద్దరు రెడ్డి, సామాజిక వర్గానికి చెందిన వారే. కసిరెడ్డి నారాయణరెడ్డి ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉండటం గోలి శ్రీనివాస్‌రెడ్డి క్రియాశీలకంగా లేకపోవడం చేత ఇక మిగిలింది. బాలాజీ సింగ్ ఒక్కరే ఉన్నారు. ఉద్యమ నాయకులు ఇప్పటివరకు పార్టీ విధానాలకు కట్టుబడి ఉన్న వైఎస్ చైర్‌పర్సన్ పట్ల నియోజకవర్గ ప్రజలు సుముఖంగా ఉన్నారు. ఈయనకు టికెటిస్తే... భారీ మేజార్టీతో గెలవడం ఖాయమని నియోజకవర్గ ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

ఇక అచ్చంపేట, కొల్లాపూర్‌లోనూ... ఎమ్మెల్యేలు విశ్వాసం కోల్పోయారు. ఇక్కడ ప్రత్యామ్నాయం చూడాలని ప్రజలు అడుగుతున్నారు.ముఖ్యంగా వీరి వ్యవహార శైలితో పాటు వ్యక్తిగత పని పట్ల తీవ్ర విమర్శలున్నాయి. వీరితో పాటు గద్వాల ఎమ్మెల్యే పట్ల తీవ్ర విమర్శలున్నాయి. వీరిని మరోసారి కొనసాగిస్తే.. ఓటమి తప్పదన్నారు. అందుకే ప్రత్యమ్నాయం చూడాలని పార్టీ శ్రేణులు కోరారు.

శివప్రసాద్‌కు అభినందనలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలకు చెందిన శివప్రసాద్ అనే విద్యార్థి జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా 127 వ ర్యాంక్ సాధించిన సందర్భంగా సోమవారం రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ అడ్వాన్స్ లో కూడా రాణించి భవిష్యత్తులో తల్లిదండ్రులకు కళాశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి ,ప్రిన్సిపాల్ గీతాదేవి, అకాడమీ ఇంచార్జ్ పావని, యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, రాఘవేంద్ర రావు, నాగేందర్ మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ ఏ ఎన్ఎం ల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టరేట్ ముందు ధర్నా సీఐటీయూ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నేషనల్ హెల్త్ ఏఎన్ఎ మూల సమస్యలు పరిష్కరించాలని సిఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కే గోపాల్ డిమాండ్ చేశారు.సోమవారం యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మహబూబ్నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు .సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ హాజరై ప్రసంగిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , ఏ ఎన్ హెచ్ ఎం లను రెగ్యులరైజ్ చేయాలన్నారు. 11వ పీఆర్సీ ప్రకారం కనీస వేతనం బేసిక్ పే 30140 తో పాటు ఇతర అలవేన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఏరియాస్ అమలుపరచాలని ,వ్యాక్సిన్ అలవెన్స్ 500 యూనిఫామ్ అలవెన్స్ 2500 తక్షణ ఇవ్వాలని, 35 రోజుల క్యాజువల్ లీవులు ,180 రోజుల వేతనంతో కూడా మెటర్నిటీ లీవులు మరియు మెడికల్ లీవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సబ్ సెంటర్ల కిరయ్ 1500 మరియు స్టేషనరీ జిరాక్స్ ఖర్చులు ఇప్పించాలని. నైట్ డ్యూటీలు ఓపి డ్యూటీలు రద్దు చేయాలన్నారు. బదిలీకి అవకాశం కూడా కల్పించాలని విధినిర్వాహన లో చనిపోయిన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ,ఫీల్డ్ డ్యూటీచేస్తున్న ఎఫ్ టి ఎస్ సౌకర్యం కల్పించాలని హెచ్ఆర్ఏ పాలసీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇందులో యూనియన్ జిల్లా కార్యదర్శి విజయవర్ధన, జయమ్మ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

సురేష్‌ను ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ- మిడ్జిల్

మండల పర్యటనకు వచ్చిన జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బోయిన్పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ నాయనమ్మ చనిపోయింది. సురేష్ మాది కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామం చెందిన దళిత నాయకుడు దీపక్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో దీపక్ మాదిగను పరామర్శించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వెంబడి ఎంపీపీ సుదర్శన్ , బి.ఆర్.ఎస్ నాయకులు బాలు, సర్పంచ్ నారాయణరెడ్డి. సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, గ్రామస్తులు తదితరులు తదితరులు ఉన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకూడదు : ఎమ్మెల్యే

నవతెలంగాణ- జడ్చర్ల

ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మిషన్ భగీరథ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.వేసవికాలంలో ప్రజలకు మంచినీటి సమస్య ఉండకుండా చూడాలని, ఏమైనా ఇబ్బందిగా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే తనయుడు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ మిడ్జిల్

జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తనయుడు స్వరన్ పుట్టిన రోజు సందర్భంగా మండలం లోని బోయిన్పల్లి గ్రామంలో ఎంపీపీ సుదర్శన్ ఏర్పాటుచేసిన జన్మ దిన సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలోకేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను యువకులే ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు రాబోవు రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ యువకులకు పార్టీలో పెద్దపీట వేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శశిరేఖా బాలు, మాజీ మార్కెట్ చైర్మెన్ శ్యామ్ సుందర్ రెడ్డి,చైర్మన్ శ్రినువాస్ రెడ్డి,సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు జంగా రెడ్డి,మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రీనువాస్ గౌడ్ , ప్రతాప్ రెడ్డి పార్టీ మిడ్జిల్ టౌన్ అధ్యక్షులు జగన్ గౌడ్,సురేష్,తిరుపతయ్య, హరికృష్ణ రెడ్డి,యాదయ్య,రమేష్, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల పరిధిలో ని ఉడిత్యాల గ్రామానికి చెందిన బుల్ జీన్స్ కంపిని వ్యాపారవేత్త శ్రీధర్ గౌడ్ ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇతను ఏ రాజకీయ వ్యక్తి కాదు. తన సొంత డబ్బులతో ఉడిత్యాల గ్రామంలో చనిపోయిన వారికి , 5000, రూ పేద ఆడపడుచులకు మంగళసూత్రాలకు 15,000, రూ,, ఇవ్వాలని అతను నిర్ణయించుకున్నాడు.సోమవారం గ్రామంలో ఇప్పలపల్లి ఈమలమ్మ చనిపోయారు. వారి కుటుంబానికి 5,000, రూ ఆర్థిక సహాయం చేశారు. .అలాగే గ్రామంలో గ్రామస్తుల ఆడపడుచులకు పెళ్లిలు చేసుకునే వారికి తన వంతు సహాయం గా మంగళ సూత్రాలు అందిస్తానని అయన పి.జి. లింగం యాదవ్ కి ,ఆవుల నరేందర్ కు చెప్పారు. శీధర్ గౌడ్ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పట్ల ఆవుల నరేందర్ ఆనందం వ్యక్త చేశారు. వారికి ధన్యవాదములు తెలిపారు.గ్రామంలో కోట మైసమ్మ దేవాలయానికి తన సొంత డబ్బులతో గుడి నిర్మాణం చేపట్టారు గ్రామంలో చేదోడు వాదోడుగా ఆదుకోవడం జరిగిందన్నారు. సొంత గ్రామం తన సొంత ఇల్లు లాంటిదని సేవా కార్యక్రమాన్ని మొదలుపెట్టినట్లు నరేందర్ తెలిపారు.

అన్ని పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యత

మిడ్జిల్ :అన్ని కులాల మతాల పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యతిస్తుందని ప్రజలందరూ కూడా కుల సంప్రదాయ పండుగలను భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో బీరప్ప పండుగల పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుమ యాదవులు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్ , చైర్మన్ శ్రీనువాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ శ్యామ్ సుందర్ రెడ్డి ,సర్పంచ్ నారాయణ్ రెడ్డి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు జంగా రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శ్రినువాస్ గౌడ్ , ప్రతాప్ రెడ్డి పార్టీ నాయకులు భద్రయ్య,రామకృష్ణరెడ్డి , తిరుపతయ్య, హరికృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గత పాలకుల పాపాలను కడిగేస్తున్నాం

- నేడు జిల్లాల్లో వలసలు లేవు సులువైన ప్రయాణాలు
- రాష్ట్ర రోడ్డు భవనాల గృహ నిర్మాణం శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గత 70 ఏళ్లుగా పాలించిన ఈ దేశాన్ని రాష్ట్రాన్ని పాలకులు చేసిన పాపాలను కే చంద్రశేఖర రావు గారి నాయకత్వంలో కడిగేస్తున్నామని రాష్ట్ర రోడ్లులు భవనాలు గృహ నిర్మాణ శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ నుండి రాయచూరు వెళ్లే 167వ జాతీయ రహదారిపై దేవరకద్ర పట్టణంలో 24 కోట్ల 67 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిని రాష్ట్ర రహదారులు, భవనాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర లో ప్రారంభించారు. అంతేకాక కోటి 27 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ దేవరకద్ర ఆర్ఓబి నిర్మాణం వల్ల ప్రయాణికులకు రైల్వే క్రాసింగ్ బాధ తప్పిపోయిందని ,దీనివల్ల ప్రయాణికులకు ఎంతో సులభమైందని అంతేకాక సమయంఆదా అవుతుందని అన్నారు. ముఖ్యంగా మహబూబ్ నగర్ -రాయచూరు వెళ్లేందుకు దేవరకద్ర రైల్వే క్రాసింగ్ వద్ద వాహనదారులు గంటలు గంటలు వేచి చూడాల్సి వచ్చేదని, ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి సోమవారం ప్రజలకు అందుబాటులోకి రావడం వల్ల ఈ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి సులువుగా ఉంటుందని తెలిపారు. ఒకప్పుడు పాలమూరు అంటే వలసలకు పేరుగాంచిన జిల్లాగా ఉండేది అన్నారు ఎక్కడ ఏ పనుల్లోనైనా ఇక్కడ లేబర్ లేనిది జరిగేవి కాదన్నారు. నేడు పరిస్థితి మొత్తంగా మార్చ మార్చి వేయబడింది అన్నారు వలసలు లేవు రవాణా ప్రయాణ సౌకర్యాలు సులువుగా సాగిపోవడానికి ప్రభుత్వం చేపట్టిన పనులు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ ,క్రీడలు ,సాంస్కృతిక,పర్యటక శాఖ మంత్రి డాక్టర్ వి .శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆర్ అండ్‌బిఈఈస్వామి, మండల స్థాయి ప్రజాప్రతి నిధులు ,అధికారులు పాల్గొన్నారు.



లుచ్చా రాజకీయాలు వద్దు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జీఎంఆర్ గతంలో తిన్నడానికి తిండి లేని సమయంలో నీ గ్రామంలో నీ ఇంటిపక్క వున్న గిర్నిలో తౌడు దొంగతనం చేసి ఆకలి తీర్చుకున్న దొంగవు... నీవు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను విమర్శించే స్థాయి కాదని మున్సిపల్ చైర్మన్ నరసింహులు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూతెలంగాణ ఉద్యమం లో వెనకడుగు వేయకుండ ముందుకు సాగుతు వస్తు ప్రభుత్వ ఉద్యోగానికి రాజినామ చేసి... ప్రజా సేవకు అంకితమైన శ్రీనివాస్ గౌడ్ ను విమర్శించడం మంచిది కాదని బీఆర్ఎస్ నాయకుడు గోపాల్ యాధవ్ అబిప్రాయం వ్యక్తం చేశారు బీఆర్ఎస్ పార్టిలో స్వేచ్ఛ వుంది, గతంలో 14 రోజులకు ఒకసారి మంచినీరు వచ్చేది. ఇప్పుడు మంత్రి శ్రీనివాస్ గౌడ్ హయంలో ప్రతిరోజు మంచినీరు వస్తుంది.. శీన్నన హయంలో పాలమూరు ముందంజలో వుంది.. కాంగ్రెస్ పార్టి వినోధ్ నీ పద్ధతులు మార్చుకో లేకపోతే బీఆర్ఎస్ నేతలు చూస్తు వుండరు. ఫాల్త్ గాడివి నీవు .... మాటలు పద్ధతి ప్రకారం మాట్లాడు... వినోధ్ నిన్ను గల్లిగల్లిలో ఉరికిచ్చి కొడతాం.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు రక్షణ కోసం ఉధృత పోరాటాలు చేస్తామని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గాలిఅన్న తెలిపారు. సోమవారం తెలంగాణ భవన నిర్మాణ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ రూరల్ మండల గ్రామాలలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ క్లైములు తక్షణమే ఇవ్వాలని, ప్రమాద బీమా చట్టాన్ని పకడ్బందీగా అమలుపరచాలని డిమాండ్ చేస్తూ కోటకద్ర గ్రామంలో మేడే వారోత్సవాల్లో భాగంగా జనరల్ బాడీ సమావేశం జరిగింది. దీనికి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తూ భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైములు తక్షణమే ఇవ్వాలని, భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డులు ఎత్తివేయలనే ఆలోచన విరమించుకోకపోతే ఉధృత పోరాటాలు జరపాలని ,చలో లేబర్ కమిషనర్, చలో ఢిల్లీ ప్రోగ్రాములు ఉంటాయని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు .తక్షణమే జిల్లాలో గల పెండింగ్ క్లైములను పరిష్కరించాలని డిసిఎల్ ను వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అడవి వెంకటాపూర్ హనుమంతు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మణికొండ రాజు మాట్లాడుతూ రూరల్ మండలం లో పాలు క్లైములు పెండింగ్లో ఉన్నాయని .వాటిని తక్షణమే పరిష్కరించకపోతే లేబర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు .అనంతరం కోటకద్ర భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఎన్నుకున్నారు అధ్యక్ష కార్యదర్శులుగా కుక్కల బాబు, చాపల రమేష్ ఉపాధ్యక్షులుగా వడ్డే ఆంజనేయులు ,జాయింట్ కార్యదర్శిగా చేపల రాములు కోశాధికారిగా కంప్లీట్ ఆంజనేయులు ఉపకోశా ధికారిగా వాకిటి శేఖర్ కమిటీ సభ్యులుగా జంగం వెంకటస్వామి, వడ్డే వెంకటేష్ ఆంజ నేయులు, వడ్డే రాజు, మునీర్ ఖాన్ ,మీసాల కాసిం మంతన్ గోడ్ శ్రీను ఎన్నికయ్యారు.

దళితుల భూముల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

ళితుల భూముల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని ధర్నా కోస్గి మండలం చెన్నారం గ్రామంలో సర్వే నెంబరు 52,57,76,77,78 లో గల7-12ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్న దళితులకు పట్టాలు ఇవ్వాలని కోస్గి తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రాములులి మాట్లాడుతు చెన్నారం గ్రామంలో 100 సంవత్సరాల పైబడి సాగు చేసుకుంటున్నా భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోవడంతో, ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారులు కుమ్మక్కై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రయత్నం జరుగు తుందన్నారు. భూములకు పట్టాలు ఇవ్వాలని ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రాత్రికి రాత్రి రిజిస్ట్రేషన్ లు చేసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో వక్ఫ్ బోర్డు భూమి సర్వే నెంబరు 19,20,50,51 లో గల 48 ఎకరాల భూములను టేనెంట్ దార్లను మోసగించి రియల్ ఎస్టేట్ బ్రోకర్లు తమకు అనుకూలంగా వున్న వారిపై రిజిస్ట్రేషన్ చేసి ఇతరులకు కోట్ల రూపాయలు అమ్ముకోవడం జరుగుతుందన్నారు. వక్ బోర్డు భూములు అధికారులు ఏ విధంగా పట్టా చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ చెన్నారం గ్రామంలో దాదాపు 60 కుటుంబాలు తరతరాలుగా భూమిని నమ్ముకుని బతుకుతుంటే పేదలకు పట్టాలు ఇవ్వడం చేతకాని ప్రభుత్వం వాళ్ళ భూములు గుంజుకోవడానికి మాత్రం ముందుకు వస్తుందన్నారు. ఒక పక్క ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేసిందన్నారు ,తీరా ఉన్న భూములు కూడా లాక్కోవడం జరుగుతుందన్నారు. చెన్నారం దళితులకు పట్టాలు ఇచ్చేవరకు పోరాడుతామని తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, భూబాధితులు బాజరప్ప, చంద్రప్ప, కృష్ణ, నారాయణ, మొగులమ్మ, భీమప్ప తదితరులు పాల్గొన్నారు.

వీఓఏలకు కనిసవేతనం ఇవ్వాలి



నవ తెలంగాణ - జడ్చర్ల

ప్రభుత్వం ఐకెపి వివోఎలకు కనిసవేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్యయ్య డిమాండ్ చేశారు. వివో ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారానికి 22వ రోజు కి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదని వారి సమస్యలు పరిష్కరించాలనే ఆలోచన కూడా చేయడం లేదని విమర్శించారు. కనీసవేతనం26,000 ఇవ్వాలని ,2013 నుండి అభయ హస్తం డబ్బులు శ్రీనిధి రుణాలు పావలా వడ్డీ రుణాలు మంజూరు చేయాలని గడిచిన తొమ్మిది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఆలకించే పరిస్థితిలో లేదన్నారు. హెల్త్ కార్డులు ఉద్యోగ భద్రత అర్హత కలిగిన వారికి సీసీలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘ లీడర్లు మహిళా సంఘాల కార్యకర్తలు , రమేష్ ,వాసియా బేగం ,రమాదేవి, సరిత ,స్వప్న, గోవిందమ్మ,రాములమ్మ,ప్రత్యూష, స్వాతి,జ్యోతి,లక్ష్మి తదితరులు, పాల్గొన్నారు.

నిరుద్యోగ నిరసన సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ -మిడ్జిల్

హైదరాబాదులోని సరూర్‌నగర్‌లో నిర్వహిస్తున్న నిరుద్యోగ నిరసన సభకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. పిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు నిరుద్యోగులతో కలిసి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, ఉమ్మడి మండల జేఏసీ కన్వీనర్ విజయ్ కుమార్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్, నరసింహ, సంపత్ కుమార్, వెంకటేష్ గౌడ్, జంగయ్య, జహీర్, బీరయ్య కృష్ణయ్య, ఆనంద్, కృష్ణయ్య వెంకటయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలి

• కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



వనపర్తి : ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులపై సత్వరం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ. డీ. ఓ. సీ. లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 86 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవడానికి వస్తున్న ప్రతిఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారుల ద్వారా వారి సమస్యలను తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా మొత్తం 86 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ వేణుగోపాల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ సారూ.. దళితబంధు వర్తింపజేయండి

• నిరుపేద దళిత ఎర్ర రాములు కుటుంబ సభ్యులు మొర



పానగల్ : కలెక్టర్ సారూ.. దళిత బంధు వర్తింపజేసి ఆదుకోవాలని పానగల్ మండలం జమ్మాపూర్ గ్రామానికి చెందిన దళిత ఎర్ర రాములు ప్రభు త్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ వరకు చదువు కొని నిరుద్యోగిగా మారి కుటుంబం పోషణ కోసం పాలు అమ్ముకొని జీవనాన్ని కొనసాగిస్తున్నాం. గ్రామంలో మాకు ఎలాంటి సెంటు భూమి లేదు.. ఇల్లు కూ డా లేదు పురిగుడిసెలో నివసిస్తున్నం నాకు నలుగురు కుమార్తెలు, ఒక కుమా రుడు ఉన్నారు. రెక్కల కష్టాల మీదనే ఐదుగురును పెద్ద కుమార్తె ఇంటర్మీడియట్ వరకు చదివి పై చదువుకు ఆర్థిక సోమత లేకపోవడం ఆమె కూడా పాల చిన్నవ్యాపారిగా మారారని అన్నారు. రెక్కలు కష్టాల మీద రెండు బర్రెలు కొను గోలు చేసి బర్రెల నుంచి15 లీటర్లు పాలు అమ్మి జీవనాన్ని కొనసాగిస్తున్నా మా భార్య కుమార్తెలు కలిసి పనిచేసి మాకుటుంబాన్ని పోషించుకుంటున్నాం. టైం లో కూలి పని చేస్తూ వచ్చిన డబ్బులు సరిపోక నెలసరికి రూ.10 నుంచి 15 వేల వరకు అప్పులు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాల మీద దయదల్చి దళిత బందును వర్తింపజేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్, కొల్లాపూర్ శాసనసభ్యులను కోరారు.

భావితరాల భవిష్యత్‌కు బాటలు

• మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి : సాగునీటికి, తాగునీటికి కొరత లేకుండా భావితరాల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఖిల్లా ఘణపురం మండలం దొంతికుంటతండాకు 500 ఎకరాలకు నీరందించే మూడు కిలోమీటర్ల సాగునీటి కాలువ పనులను, షాపూర్ నుంచి షాపూర్ తండా వరకు బీటీ రోడ్డు పనులను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల కోసమో, ఓట్ల కోసమో పనులు చేయడం లేదని, ఈ తరంతో పాటు భావితరాలు బతకాలన్నది మా తపన అని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఒప్పించి రూ.76 కోట్లతో కర్నె తండా ఎత్తిపోతల పథకాన్ని సాధించామని గుర్తు చేశారు. మరో మూడు నెలలలో కర్నె తండా ఎత్తిపోతల మోటార్లు వస్తాయని, మిగిలిన పనులు దాదాపు పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. 550 అడుగుల ఎత్తున కర్నెతండా ప్రాంతం ఉన్నదని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కాలువల నుండి రైతులు నీటిని తీసుకునే అవకాశం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆ నిబంధన ఎత్తివేసి రైతులకు ఇబ్బంది లేకుండా చేశామన్నారు. ఘణపురం మండలంలో ఎత్తైన ప్రాంతాలలో తప్ప మైదాన ప్రాంతంలో బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది పైన ప్రాంతంలో కూడా పంటలు పెద్దఎత్తున పండించాలన్నారు. మిగిలిపోయిన గిరిజన ఆవాసాలకు బీటీ రహదారుల తీసుకువస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి..

• కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



వనపర్తి : రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణం నిలిపిన వారమవుతామని, ప్రతి ఒక్కరూ.. రక్తదానం చేసి ఇతరులను ఆదుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. సోమవారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా ఐడీఓసీ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ ట్యూన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువకులు ఉద్యోగులు స్వచ్చందంగా రక్తదానం చేయడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా చీరల కృష్ణ సాగర్ 28వ సారి రక్తదానం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వేణు గోపాల్ ను సన్మానించి రాష్ట్రగవర్నర్ ప్రశంసాపత్రాన్ని అందజేస్తూ 2022 లో అత్యధికంగా సభ్యత్వం నమోదు చేయించిన డీపీఓ సురేష్ నరసింహులను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. స్థానిక తహసీల్దార్ రాజేంద్రగౌడ్ కు పోషకుడు సభ్యత్వ నమోదు కారుడు బహుకరించి సన్మాని ంచారు జిల్లా రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు మహమ్మద్ అమర్ను అత్యధికంగా రక్తదానం చేసినందుకు అభినందించారు. మేఘ రెడ్డి జాకీర్ హుస్సేన్ విక్రమ్ సింహ రెడ్డి లను సన్మానించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ కాజా కుతు బుద్దీన్, డాక్టర్ చైతన్య, సాంకేతిక సిబ్బంది లక్ష్మీపతి, ఎండీ వహీద్, మహ మూద్, రమేష్, స్టాఫ్ నర్సులు లక్ష్మీ, ఎం. లక్ష్మి కేతావత్ కార్తీక్, పాల్గొన్నారు.

కలెక్టర్కు వినతి

పెబ్బేరు : పెబ్బేరు పురపాలక పరిధిలోని చెలిమిళ్ల కిష్టారెడ్డిపేట దగ్గర ఉన్న వేణుగోపాలస్వామి ఆలయ భూమిలో అక్రమ నిర్మాణాలు ఆపాలని కలెక్టర్ తేజస్ నందలాల్ కు వినతి పత్రం అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. సోమవారం ప్రజావాణిలో ఆలయ స్థలంలో అక్రమ నిర్మాణాలకు పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆలయ భూమి సర్వే నంబర్ 337లో 9 ఎకరాల 36 గుంటల భూమి ఉందని అందులో కొందరు తప్పుడు రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు తో అక్రమ నిర్మాణాలు చేపట్టారని కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తప్పుడు రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలను పరిశీలించి అక్రమ నిర్మాణాలను ఆపాలని కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. లేనియెడల ఆలయ భూమి సర్వే నంబర్ 225, 337, 354 లో గల భూమిని గ్రామంలోని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తోటల పెంపకానికి.. దరఖాస్తుల స్వీకరణ

వీపనగండ్ల : జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో తెలంగాణ ఆర్టికల్చర్‌లో భాగంగా మామిడి ,పామ్ ఆయిల్, మునగ తోటలు పెంచుకోవ డానికి ఆసక్తిగల రైతులు చేసుకోవాలని ఏపీవో శేఖర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామపంచాయతీలో రైతులు 15వ తేదీ వరకు ఇవ్వాలని పేర్కొన్నారు. భర్త, భార్య పేరు మీద 5 ఎకరాలు లోపు భూమి ఉండాలని గతంలో ఏ స్కీమ్లో లో ఎలాంటి తోటలు తీసుకొని ఉండకూడదని నీటి వసతి, బోరు లేదా బావి వసతి కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు ఫారం, జాబ్ కార్డు, ఆధార్ కార్డు, ఆరోవర్, వన్ బి లేటెస్ట్ ది, రైతుల పట్టాదారు పాస్ పుస్తక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ సైట్ ఫోటోతో రైతులు వీటన్నిటితో కలిపి ఆ గ్రామపంచాయతీలో15వ తేదీవరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పిడుగుపాటుకు యువకుడి మృతి

వీపనగండ్ల : పిడుగుపాటుకు గురై మృతి యువకుడు చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం గ్రామానికి చెందిన ఆవుల, నాగేంద్రం గొర్రెల కాపరి కుమారుడు ఆవుల ,విష్ణు చదువుకుంటున్నాడు..వేసవి సెలవులు కావడంతో వారికి చెందిన గొర్రెలు మేత కోసం కర్నూలు జిల్లా నందికొ ట్కూరు మండలంలోని కోడి దల గ్రామానికి కొన్ని రోజుల క్రితం ఆవుల నాగేంద్రం వలస వెళ్లడం జరిగింది. తండ్రి నాగేంద్రం ను ఇంటికి పంపి ంచడానికి కుమారుడు విష్ణు మూడు రోజుల క్రితం నందికొట్కూరు మండలం కోడిదల దగ్గర ఉండే గొర్రెల మంద దగ్గరికి వెళ్లి తండ్రిని ఇంటికి పంపించాడు. అక్కడ సోమవారం సాయంత్రం వర్షం కురవడంతో , విష్ణు తో పాటు జీతగాడు యాప చెట్టు కిందకు వచ్చి నిల్చడం జరిగింది. గొర్రెలు వెళ్లిపోవడంతో జీతగాడు గొర్రెల మలపడానికి వెళ్లడం జరిగింది. అంతలోనే చెట్టు కింద ఉన్న ఆవుల విష్ణు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు విష్ణు వనపర్తి లో ఒక ప్రైవేటు కాలేజీలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు విషయం తెలియడంతో బొల్లారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గొర్రెల కాపరి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకో వాలని గొర్రెల మేకల పెంపక దారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ డిమాండ్ చేశారు.



డయాలసిస్ పేషెంట్లను పట్టించుకోరా..?

• రోగులను పట్టించుకోని అధికారులు
• ఆసుపత్రిని పరిశీలించిన అఖిల పక్ష ఐక్యవేదిక

నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ పేషంట్లను అధికారులు పట్టించుకోవడంలేదని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దావకానన్ను అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సందర్శించి రోగులకు అందించే వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానలో రోగులను, డయాలసిస్ పేషెంట్లను వైద్యులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. దవాఖానలో చాలావరకు ఏసీలు పనిచేయక మూడు నెలలుగా రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ విషయమే బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. డయాలసిస్ రోగుల కోరిక మేరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ను పరిశీలించామన్నారు. ప్రభుత్వ ఆపత్రిలో ఔట్సోర్సింగ్, డి. మేడ్ ద్వారా రన్ అవుతున్న డయాసిస్ సెంటర్ లో షిఫ్ట్ కు పదిమంది రోగులు డయాసిస్ చేయించుకుంటారన్నారు. కంటిన్యూగా నాలుగు గంటలు రక్తం ఎక్కించుకునే రోగుల గదిలో పూర్తిగా మూడు నుంచి ఐదు ఏసిలు పని చేస్తూ ఉండాలనీ, ఉన్న మూడు ఏసీలు పనిచేయకుండా ఫ్యాన్లతో ఉక్కపోతగా ఉంటూ ఇంకా అధిక



రోగాన పడి రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏసీలు పాడైన పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని హెచ్ .డీ .ఎస్ చైర్మన్ అయిన కలెక్టర్ను కోరుతున్నామన్నారు. సర్పంచ్ తిరుపతయ్య స్వయంగా డయలసిస్ చేయించుకుంటున్న సందర్భంగా ఆక్కడున్న బాధలు వివరించారన్నారు. వెంటనే ఉన్న ఏ. సీ లను రిప్లైస్ చేసి, ఐదు ఏసీలను ఏర్పరచాలని అఖిల పక్ష ఐక్య వేదిక డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, శ్రీనివాసులు, జనార్ధన్ గౌడ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం రోడెక్కిన మహిళలు



ఆత్మకూరు : అమర చింత మండలంలోని నందిమల్ల గ్రామానికి చెందిన ప్రజలు 8 రోజులుగా తాగునీళ్ల రాక ,నీళ్ల లేకపోవడంతో సోమవారం పీజేపీ రోడ్డుపై సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఎంపీటీసీ హనుమంతు మాట్లాడుతూ..పీజేపీ దగ్గర ఉన్న సత్యసాయి వాటర్ సప్లై పంప్ ను మిషన్ భగీరథలో కలిపిన అప్పటి నుంచి నెలలో రెండు సార్లు మోటర్లు రిపేర్లు అయితున్నాయని, నీటి సరఫరా లేక 12 గ్రామాల ప్రజలు ఎనిమిది రోజులుగా తాగునీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనికి కారణం పంపులో ఉన్న పంపు ,ఫిల్టర్ ,బెడ్స్ , దాదాపు 30 సంవత్సరాల క్రితం నుంచి కొనసాగుతున్న మోటర్లు పాతవి కావడంతో తరచుగా రిపేర్లు కావడం జరుగుతుంది, మిసిన్ భగీరథ కాంట్రాక్టర్ ,మెగా కంపెనీ అధికారులు కుమ్మక్కై పాత సిస్టం తో గడుపుతున్నారు,ఇట్టి విషయం అనేకసార్లు మండల పరిశత్ జనరల్ బాడీ సమావేశం నందు స్థానిక ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని ఆయన ఆవేద వ్యక్తపరిచారు. కావున తక్షణమే మెషిన్ భగీరథ కాంట్రాక్టర్ మెగా కంపెనీతో మాట్లాడి పాత సత్యసాయి పంప్ హౌస్ కు ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ కొత్త మోటర్లు, కొత్త స్టెబిలైజర్లు, కొత్తగా పునర్నిర్మించి, నీటి సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిజెపి క్యాంప్ లో గల సత్యసాయి ట్యా కర్ ముందు రోడ్డుపై బైటాయించారు. ఇదే సందర్భంగా అమరచింత ఎస్సై సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడి తప్పకుండా పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.ఈ కార్యక్రమంలో నందిమల్ల వార్డు మెంబర్ మునెప్ప, వెంకటేష్ ,వెన్నెల, సీపీఐ,(ఎంఎల్)ప్రజా పంథా నందిమల్ల కార్యదర్శి ఆశన్న, ఆంజనేయులు ,ఉస్మాన్, రాచాల రంగారెడ్డి ,రాజు, సునీత ,సునంద , మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏఈ వివరణ..

ఈ విషయమై వనపర్తి జిల్లా మిషన్ భగీరథ ఏఈ ని వివరణ కోరగా.. పీజేపీ సత్యసాయి వాటర్ పంప్ విషయంలో మోటర్లు కాలిపోయాయని ,తిరిగి కొత్తవి ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని, కరెంటు పరిశీలించవలసి ఉందని, త్వరలోనే పూర్తి చేసి, కొత్త మోటర్ వచ్చిన వెంబడే బిగించి నీళ్లు అందించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు.

రాజ్యాంగ పీఠికకు వరితాళ్లు పేనుతున్న మోడీ

• జిల్లా కార్యదర్శి కే విజయ రాములు





ఆత్మకూరు : దేశంలో లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణ కరువైందని పేరుకు మాత్రమే అంబేద్కర్ ఉచ్చారణ చేస్తున్నారని పాలన మాత్రం భారత రాజ్యాంగ పీఠికకు ఉరితాళ్లు పేడుతున్నారని జిల్లా కార్యదర్శి కే విజయ రాములు మండిపడ్డారు. సోమవారం సీపీఐ ప్రజాపోరు యాత్రలో భాగంగా ఆత్మకూరు మండలంలోని పిన్నించర్ల గ్రామంలో సీపీఐ జాతీయ సమితి పిలుపులో మేరకు .బీజేపీకి హఠావో దేసికి బచావో. ఇంటింటికీ ప్రజాపోరు పేరుతో కార్యక్రమం ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నించర్ల గ్రామంలో అంబేద్కర్ జ్యోతిరావు పూలే, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం ప్రజా పోరుయాత్ర జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆటపాటలు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయరాములు హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల హామీలు విస్మరిస్తూ నయవంచన పాలన సాగిస్తుందని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం అఛా దిన్ అంటూనే పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుతూ కార్పొరేట్ ధనవంతులకు మాత్రం అచ్చేదిన్ తెచ్చాడని, పేదలకు సచ్చే దినాలు వచ్చాయని ఆరోపించారు .ఈ సందర్భంగా ఆత్మకూర్ పట్టణంలోని పురవీధుల గుండా బైకుల తో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాలకృష్ణాపురం, కత్తేపల్లి ,ఆరేపల్లి, వీరరాఘవపురం ,రేచింతల, గ్రామాల మీదుగా ర్యాలీ సభలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం అబ్రహం ,ఆత్మకూరు మండల కార్యదర్శి రాబర్ట్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, జిల్లా నాయకులు, సి నరసింహ శెట్టి ,భాస్కర్ ,లక్ష్మీ నారాయణ శెట్టి రాష్ట్ర నాయకులు పి సురేష్ ,నాగరాజు ,శ్యాంసుందర్, మల్లేష్ , సీపీఐ శ్రేణులు పాల్గొన్నారు.

దేశ సంపదను అమ్మేస్తున్నారు : సీపీఐ

పానగల్ : దేశభక్తులమని చెబుతున్న బీజేపీ దేశ సంపదను సంతలో సరుకులా కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్నదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్ ఎండీ ఫయాజ్ ఆరోపించారు. ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర మండలంలో నిర్వహించారు. కదిరేపాడ్, శాఖాపూర్, మాధవరావు పల్లి గ్రామాల్లో పర్యటిస్తూ పాన్గల్ కు చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ప్రదర్శనగా కొత్త బస్టాండ్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి రైతు ఖాతాలో పదిహేను లక్షలు జమ అమలు చేయలేదన్నారు. నల్లధనం వెలికి తీయలేదన్నారు. పెద్ద నోట్ల రద్దు తో సంపన్నుల నల్లధనం వైట్ మనీ గా మార్చుకునేందుకు తోడ్పడ్డారన్నారు.ప్రజాస్వామ్యానికి లౌకిక రాజ్యాంగానికి బీజేపీ ప్రమాదకారిగా మారిందన్నారు.బీజేపీని గద్దె దించకపోతే శ్రమ జీవులకు మనుగడ లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్ ఇందిర పానగల్ మండల కార్య దర్శి డంగు కురుమయ్య వార్డు సభ్యుడు పెంటయ్య కాశన్న గోపాల్ బాలస్వామి, పెద్దకొత్తపల్లి మండల కార్య దర్శి బొల్లెద్దుల శీను ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, నాగర్ కర్నూల్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు తప్పెట కిరణ్ కొల్లాపూర్ మండల కార్యదర్శి తుమ్మల శివుడు తదితరులు పాల్గొన్నారు. కళాకారుల బృందం పాటలు ఆకట్టుకున్నాయి.

రంగాపూర్‌లోని ఇథనాల్ కంపెనీని ఎత్తివేయాలి



పెబ్బేరు : చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ నుంచి ఒక ప్రతినిధి బృందం పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి పెబ్బేరు మండలంలోని రంగాపూర్ సమీపంలో ఉన్న ఏబీడీ కంపెనీని సోమవారం పరిశీలించారు. ఆ కంపెనీ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ఆ కంపెనీ నిరంతరాయంగా కృష్ణానది నుంచి నీళ్లను తీసుకొని, మళ్లీ వ్యర్థ జలాలను సైతం కృష్ణా నదిలోకి వదిలేసి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దినట్లుగా చేస్తున్నది. కంపెనీ వదిలే కాలుష్యం అంతా నాలుగు వైపుల నుంచి బయటకు వచ్చి పంట పొలాలను, పళ్ల తోటలను పాడుచేస్తున్నది అన్నారు. ఆ వ్యర్థ జలాలు నీటి కాలువల ద్వారా కృష్ణా నదిలోకి కలుస్తున్నాయి. కంపెనీ వదిలె దుర్వాసనను భరించలేక చుట్టుపక్కల ఉన్న రైతులు తమ పొలాలను కంపెనీ యజమానులకే కారు చౌకగా అమ్మివేసి, వ్యవసాయం చేయకుండా వెళ్లిపోవడం జరిగింది అని రాఘవాచారి అన్నారు. పెబ్బేరు మండలంలోని గ్రామాలే కాకుండా కృష్ణా నది తీర ప్రాంతంలోని గ్రామాలు అన్నీ కూడా కాలుష్య కోరల్లో చిక్కుకుని పశువులు, జంతు జీవజాలం మనుషుల యొక్క ప్రాణాలకు భద్రత లేనటువంటి పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే కంపెనీ వదిలే వ్యర్థ జలాల తాగి 20 గొర్లు చనిపోవడం జరిగిందని, చుట్టుపక్కల గడ్డి మేయడం ద్వారా గొర్రెలు పుర్రు పోసుకుని రోగాలబారిన పడి చనిపోయేటటువంటి పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కంపెనీ ఎత్తివేసే దాకా పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు. కంపెనీని పరిశీలించిన వారిలో ఇతనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ప్రతినిధులు ఎం.రాఘవాచారి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్, బండారి లక్ష్మయ్య, ఆల్ ఇండియా కన్వీనర్, ఈరపాగ గోవింద్, వనపర్తి జిల్లా కన్వీనర్, ఎస్.లక్ష్మయ్య, నారా యణపేట జిల్లా కన్వీనర్, డీ.కుర్మయ్య, శ్రీరంగాపూర్, ఉచ్చొల్ల మధు, బండారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల డబ్బులు చెల్లించాలి



వీపనగండ్ల : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వీ. కృష్ణయ్య అన్నారు. వీపనగండ్ల మండలంలో 14 గ్రామపంచాయతీలో సుమారు 2000 మంది కూలీలు ఉపాధి హామీ పథకంలో పనిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నాలుగు, ఐదు వారాలవుతున్న నేటికీ కూలీలకు డబ్బులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసినప్పటికీ డబ్బులు చేతికిరాకపోవడంతో కుటుంబ పోషణ ఎట్లా అని ఆయన ప్రశ్నించారు. ఉపాధి పథకంలో కూలీలకు సమ్మర్ అలవెన్సులు, వాటర్ డబ్బులు ఐదు కిలోమీటర్ల దూరం నడుస్తే ట్రాన్స్పోర్ట్ చార్జీలు చెల్లించాలని చట్టం చెబుతున్న కూలీలకు అమలు కావడం లేదన్నారు. గత సంవత్సరం కూడా మూడు నాలుగు వారాల డబ్బులు కూలీలకు రాలేదని పేర్కొన్నారు. పని ప్రదేశంలో ఎండ తీవ్రతను బట్టి టెంట్లు కూడా ఏర్పాటు పాటు చేయడం లేదని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న కూలి డబ్బులతో పాటు, ఈ సంవత్సరం పని చేసిన నాలుగైదు వారాల కూలి డబ్బులు తక్షణమే చెల్లించాలని , వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కూలీలను సమీకరించి ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

ఆత్మకూరు : ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు .సోమవారం మదనాపురం మండలం ఉపాధి హామీ ఏపీవో కార్యాలయం ఎదుట వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగామండల నాయకులు నాగన్న మద్దతు తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కొన్నూరు గ్రామంలో గత మూడు నెలల ఉపాడి హామీ కూలీలకు డబ్బులు పెండింగ్లో ఉన్నాయని, ఉపాధి హామీ పథకంలోనీ టెక్నికల్ అసిస్టెంట్, ఏపీవోలు నిర్లక్ష్యం చాలా ఉందని బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం ఉందని ఆగ్రహం వ్యక్తపరిచారు. ఈ విషయాన్ని ఏపీ ఎం, టీ ఎ తెలుపగా రెండు మూడు రోజుల్లో పెండింగ్లో ఉన్నటువంటి ఉపాధి హామీ డబ్బులు వారి అకౌంట్లో పడేటట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చీర్ల ప్రసాద్ ,సంఘం నాయకుడు వెంకటేష్, కొన్నూరు గ్రామస్తులు తిరుపతయ్య, రాములు నరసింహ ,భాగ్యమ్మ, మన్నెమ్మ పాల్గొన్నారు.

ప్రజావాణి కి ఐదు దరఖాస్తులు

ఆత్మకూరు : పట్టణంలోని తాహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహి ంచిన ప్రజావాణి కార్యక్రమానికి ఐదు దరఖాస్తులు వచ్చినట్లు తాహసీల్దార్ సింధు జ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని సంబంధిత అధికారులకు పంపినట్లు తెలిపారు.

వివిధ సమస్యలపై చైర్మన్, కమిషనర్ వినతి

ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంకు సంబంధించి 42 ఎకరాల భూమి సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే స్మశాన వాటికకు కేటాయించిన 16 ఎకరాల భూమిని సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని, ఆత్మకూరు చెర్ల పరమేశ్వర స్వామి చెరువుకు సంబంధించిన సర్వేనెంబర్ 39లో గల శిఖం భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ రమేష్ ,మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవి కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కే ప్రశా ంత్ కుమార్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, కార్యదర్శి బుచ్చన్న ,మొబైల్ కాజా తిత్తుల చెన్నయ్య, బాలగౌడ్, గణేష్ ,చాంద్ పాషా ,మధు, జబ్బార్, కాంగ్రెస్ కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

22వ రోజుకు ఐకేపీ వీవోఏల సమ్మె

వనపర్తి : ఐకేపీ వీవో ఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె సోమవారానికి 22వ రోజుకు చేరింది. వనపర్తి మహిళా సమాఖ్య ఆఫీసు దగ్గర వనపర్తి మండలం ఐకేపీ వీ.ఓఏ లు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరానికి సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐకెపి వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, 10 లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని ,గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వీవోఏలకు వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఏడు నెలలుగా వేతనాలు బకాయి ఉన్నాయని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం కొనసాగుతున్న నిరవధిక సమ్మె విజయంతానికి వీవోఏ లందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీ.ఓ.ఏ ఉద్యోగుల సంఘము మండల అధ్యక్షుడు దేవేందర్, శేఖర్, శివలీల, రాధ, అమృతరాజు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

పెబ్బేరు : తెలంగాణ పీసీసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సరూర్ నగర్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న యువసంఘర్షణ సభకు పెబ్బేరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుల వాహన శ్రేణి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కిశ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గంధం రాజశేఖర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బయలుదేరారు. ఈ సందర్భంగా అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత నవంబర్‌లో రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ పేరిట రైతులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేకూర్చే మ్యానిఫెస్టో విడుదల చేసారని, ప్రియాంక గాంధీ తెలంగాణ యువతను దృష్టిలో ఉంచుకుని యువత డిక్లరేషన్ చేయబోతున్నారని చెబుతూ, రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఉపాధ్యక్షుడు సునీల్,సిద్ధి అశోక్, రంజిత్, రఘు, భానుచందర్, రాము, సాయిప్రసాద్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పేడితే చర్యలు తప్పవు : అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ- కందనూలు

వీలైనంత ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకుని లారీల నుంచి ధాన్యాన్ని తొందరంగా దింపేందుకు చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ సభావాట్ ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ మండలంలోని చందుపట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లర్లు ధాన్యం ఖాళీ చేసిన గన్నీ బ్యాగులకు వెంటనే సివిల్ సప్లయ్స్ కు అందజేయాలని సూచించారు.రైతులు ఇబ్బందులకు గురికాకుండా 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రైతులను ఇబ్బందుల గురి చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఎఫ్సిఐకి సిఎంఆర్ బియ్యాన్ని వెంటనే అందజేయాలని ఆయన ఆదేశించారు.రైతుల అధైర్య పడవద్దని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన తెలిపారు.



రేషన్ డీలర్ల బతుకులు దుర్భరం

- గత ఎనిమిది సంవత్సరాల నుండి..
- ప్రభుత్వం నుంచి చిల్లి గవ్వరాగా వెట్టిచాకిరి చేస్తున్న డీలర్.
- జూన్ 5వ తేదీ నుండి సమ్మె చేయనున్నట్లు డీలర్ల సంఘం.
- ఈ డీలర్ షిప్ లు మాకొద్దు.



నవతెలంగాణ -బాలానగర్.

బాలానగర్ 37 గ్రామ పంచాయతీల గాను 30 షాపులు రెగ్యులర్గా ఉన్నాయని మిగతా ఏడు షాపులు ఇన్చార్జితో ఉన్నాయని బాలానగర్,పెద్దాయపల్లి కొన్ని డీలరు షాపులు ఇన్చార్జిలుగా కొనసాగుతున్నాయి. తూకం 50 కిలోలకు బదులుగా 45 కిలోల బియ్యం వస్తున్నాయని కిలోల ఉంటున్నాయని తహసీల్దార్ కు స్టాక్ పాయింట్ అధికారులకు దృష్టికి తీసుకెళ్లారు. తూకం వేసి లారీలు పంపమంటే స్టాక్ పాయింట్ అధికారులు తమ ఇష్టానుసారంగా బియ్యాన్ని పంపుతున్నారని ఇక్కడికి వచ్చిన తర్వాత తూకంలో బియ్యం తక్కువ రావడంతో స్టార్ట్ చూపించలేకపోవటంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అధికారులు ఎవరు పట్టించుకోకపోవడంతో తూకంలో మోసం అవుతున్నామని డీలర్ తెలిపారు కేవలం ఖాళీ సంచులు మాత్రమే మిగులుతున్నాయని షాప్ కి రాయి లారీ లోడింగ్ అన్లోడింగ్ తమపైనే పడుతున్నాయని కేవలం వ్యక్తి జాగర చేస్తున్నట్లు డీలర్ల సంఘం తెలిపారు ప్రభుత్వం పైన ఓపిక నశించిపోయిందని ఇక ఉంటే ఊడనే పోతే పోనీ తారీఖున సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించారు..

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి నాటి నుంచి నేటి వరకు డీలర్లకు కమిషన్ పెంచకపోవడంతో డీలర్లు అయోమయంలో పడ్డారు.ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోవాలని పలు సంఘాల నాయకులు కోరారు.

జూన్ 5వ సమ్మె నిర్వహిస్తాం

మాకు అన్ని శాఖల మాదిరిగానే కమిషన్ పెంచి ఆదుకుంటుందని ఇన్ని రోజులు ఓపిక పట్టాము ఇక మా ఓపిక నశించి పోయినది జూన్ 5వ తేదీన నెరవారధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు డీలర్ల సంఘం అధ్యక్షుడు చెన్నారెడ్డి తెలిపారు

చెన్నారెడ్డి ,బాలానగర్
మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు

ప్రమాదవశాత్తు నీటిలో పడి మహిళ మృతి

నవతెలంగాణ -కోడేరు

మండల పరిధిలోని బావాయిపల్లి గ్రామానికి చెందిన లింగమ్మ (30) అనే మహిళ ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బావాయ్‌పల్లి గ్రామ సమీపన గల చెరువులో ఈత నేర్చుకోవడానికి వెళ్లిన మహిళ ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందినట్లు కోడేరు మండల ఎస్సై రాజు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఒక పాప కలదు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ సబ్సిడీ గొర్రెలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత గొర్రెల పంపిణీని లబ్దిదారులైన యాదవ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ,జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ లబ్దిదారులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని చంద్రకళ, వెన్న చర్ల గ్రామాలలో రెండో విడత గొర్రెల పంపిణీ లబ్ధిదారుల పేర్లను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు వెనుకబడి ఉన్నారని ఉద్దేశంతో ప్రభుత్వం మళ్లీ రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తుందని ఇట్టి పంపిణీలో వచ్చే గొర్రెలను లబ్దిదారులైన యాదవ సోదరులు గొర్రెల పెంచి పెద్ద చేసి అంతకు అంతగా అభివృద్ధి చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలన్నారు. డీడీ లను అమ్ముకోవద్దని, మధ్య దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వమే గొర్రెలను పంపిణీ చేస్తుందన్నారు. ఈసదాభాకాశాన్ని యాదవ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రకల్ గ్రామ సర్పంచ్ నాగయ్య, వెన్న చర్ల సర్పంచ్ రాధా బాలస్వామి, ఎంపీటీసీ రవికుమార్, వ్యవసాయ అధికారులు, యాదవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలలో బోధ నేతల సిబ్బందికి సెలవులివ్వాలి



కందనూలు : కేజీబీవీలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి వేసవి సెలవులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కోశాధికారి అశోక్ డిమాండ్ చేశారు సోమవారం డిఇఓ కార్యాలయంలోనే సూపర్డెంట్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ లలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది తో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని కనీసం వేసవి సెలవులు ఇవ్వకుండా పనిచేయుచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోధ నేతల సిబ్బందికి బదిలీలు కూడా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు వేతనం పెంచడం లేదని అన్నారు ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన మాట కూడా కేజీబీవీ బోధ నేతల సిబ్బందికి వర్తించకుండా చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కేజీబీవీ ఉద్యోగులకు వేసవి సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు సత్యనారాయణ, సుభాష్, నాగరాజు, పాల్గొన్నారు.

22వ రోజుకు చేరిన వివో ఏల నిరవధిక సమ్మె



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని వివో ఏల నిరవధిక సమ్మె సోమవారం నాటికి 22వ రోజుకు చేరుకుంది .ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటి సాయి ప్రకాష్, మండల వివో ఎల అధ్యక్షులు గందు వెంకటయ్య మాట్లాడుతూ గత 22 రోజులుగా చిన్నపిల్లలతో మహిళలు ఇండ్లను వదిలి ఇంటి పనులకు దూరమై సమ్మె చేస్తున్నారని అదేవిధంగా పలు సంఘాల నాయకులు పార్టీ నాయకులు సంఘీభావం తెలిపిన ప్రభుత్వం తమకేమీ పట్టనట్టుగా మొద్దు నిద్రపోతుందని, దున్నపోతు మీద వాన పడినట్లుగా వ్యవహరిస్తుందని ఇలాగే వ్యవహరిస్తే సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ నాయక్, కురుమయ్య, రాజు, రాజేష్, జగన్, వెంకటస్వామి, ప్రవీణ్, శివలీల, సావిత్రి, పార్వతమ్మ ,నజియా, పార్వతమ్మ, సుధాకర్ ,సురేఖ ,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

నిఖిత కి న్యాయం చేయాలి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



మన్ననూర్ గురుకుల పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న నగిళ్ళ నిఖిత అనే విద్యార్థిని మార్చి 6 న అనుమానాస్పద స్థితిలో మృతి చెంది రెండు నెలలు గడిచిన ఇంతవరకు ఎలాంటి విచారణ చేపట్టకుండా రిపోస్టు మార్టం రిపోర్ట్ బయట పెట్టకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని నిఖిత చావును ఎవరు పట్టించుకోవట్లేదని మన్ననూర్ గ్రామంలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్ నాయకులు పాల్గొన్నారు.

వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ అచ్చంపేట



ఢిల్లీలో బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి పార్టీ) కార్యాలయం ప్రారంభోత్సవంలో నియోజకవర్గానికి చెందిన ఎస్సీ హాస్టల్ వార్డెన్ పాండు నాయక్ పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశీ సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తూ అధికారికంగా రాజకీయ పార్టీ కార్యక్రమాల్లో నిబం ధనలకు విరుద్ధంగా ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. ఈ విషయం పైన పూర్తి ఆధారాలతో జిల్లా కలెక్టర్ ,సోషల్ వెల్ఫేర్ అధికారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరం

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

సీఎం సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన గౌరమ్మ అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఇట్టి విషయాన్ని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి తెలిపారు. ఆయన వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి నుంచి రూ.60,000 రూపాయలను మంజూరు చేయించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం బాధిత కుటుంబానికి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు సోమిశెట్టి రాజశేఖర్ ,పరమేష్ ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవ తెలంగాణ - కందనూలు

ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఫిర్యాదుల పరిష్కారంలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ ద్వారా కొన్ని ఫిర్యాదులను మండల తహసీల్దారులు, ఎంపీడీవోలతో మాట్లాడుతూ సంబంధిత ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా అధికారుల ద్వారా పరిష్కారమయ్యే ఫిర్యాదులపై కూడా ఆయా జిల్లా అధికారులను తన దగ్గరకు పిలిపించుకొని ఫిర్యాదుదారు ఎదురుగానే వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.కాగా ఈ సోమవారం సుమారు 31 మంది ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. ప్రతివారం ప్రజావాణి కి అందరూ జిల్లా అధికారులు మాత్రమే హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వారంలోపు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో భూ సంబంధిత సమస్యలు, ధరణి సమస్యలను కలెక్టర్ నేరుగా ఫిర్యాదుదారుల సమక్షంలోని ఆయా సమస్యలను పరిష్కరించారు. అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, డిఆర్డిఓ నర్సింగరావు, సిపిఓ భూపాల్ రెడ్డి జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

కాంట్రాక్టు ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలి

- ముఖ్యమంత్రి ఇచ్చిన మాట వెంటనే నిలబెట్టుకోవాలి
- తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పసియుద్దీన్



నవ తెలంగాణ- కందనూలు

వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్లో జిల్లా సెలక్షన్ కమిటీల ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ రోస్టర్ పద్ధతిలో నియమించబడిన కాంట్రాక్టు ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పసియోద్దీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పసియుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వం చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈసీ ఎన్ హెచ్ ఎం సెకండ్ ఏఎన్ఎంలు అదేవిధంగా ఇతర ఏఎన్ఎం 13 చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనిమిది సంవత్సరాల కావస్తున్నా వారిని పర్మనెంట్ చేయకపోవడం దారుణమన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం పనిచేసిన మాకు 20 సంవత్సరాల అవుతున్న పర్మినెంట్ చేయకపోవడం చాలీచాలని వేతనాలు ఇస్తూ వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆయన అన్నారు పని భారం విపరీతంగా పెరిగి జిల్లాలో రోజువారి విధులు నిర్వహిస్తూనే నైట్ డ్యూటీలు కూడా చేస్తున్నారు. యూనిఫామ్ ధరించాలని కచ్చితంగా చెబుతున్న అధికారులు కానీ యూనిఫామ్ అలవెన్స్ మాత్రం ఇవ్వడం లేదు రెగ్యులర్గా పిఎస్సి జిల్లా స్థాయి మీటింగ్లకు హాజరవుతున్న కనీసం టీఏడీఏలు కూడా చెల్లించడం లేదని ఆయన మండిపడ్డారు. ప్రతినెల ట్రాకింగ్ వర్క్ కోసం కంప్యూటర్ జిరాక్స్ ఖర్చు అదేవిధంగా వ్యాక్సిన్ కిట్ నెలకు 1500 రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, యూనియన్ రాష్ట్ర నాయకురాలు సుగుణ, జిల్లా అధ్యక్షురాలు హైమావతి, ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి పరిమళా ,పుష్పా సావిత్రి, పద్మా, కళావతి తదితరులు పాల్గొన్నారు.

నడింపల్లిలో కంటి వెలుగు పారంభం

- కంటి చూపు సమస్యలేని గ్రామంగా లక్ష్యాన్ని నెరవేరుద్దాం
- సింగల్ విండో డైరెక్టర్ సొనమోని లింగమయ్య, అచ్చంపేట సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అజయ్ కుమార్



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నడింపల్లి గ్రామ ప్రజలంతా కంటి వెలుగు శిబిరానకి తరలివచ్చి కంటి చూపు సమస్యలేని గ్రామంగా లక్ష్యాన్ని నెరవేర్చాలని సింగల్ విండో డైరెక్టర్ సొనమోని లింగమయ్య, అచ్చంపేట సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అజయ్ కుమార్ లు కోరారు. సోమవారం అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం నడింపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ప్రారంభం కావడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సింగల్ విండో డైరెక్టర్ సొనమోని లింగమయ్య కంటి వెలుగును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ ఇలాంటి సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ భారతదేశమే తెలంగాణ వైపు చూసేలా పాలన కొనసాగిస్తూ ఆరోగ్య తెలంగాణ వైపు అడుగులు వేస్తుందని తెలిపారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు ద్వారా ఇకపై తెలంగాణలో కంటి చూపు సమస్య లేకుండా మెరుగైన సౌకర్యాలను ఏర్పాటుచేసి వారికి ఉచితంగా కండ్ల అద్దాలను అందిస్తూ భవిష్యత్ తరాలకు కంటి చూపు సమస్య లేకుండా కంటిచూపు మెరుగుపరచుకోవడానికి మంచి అవకాశం ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు.

వాహనాల తనిఖీలు

నవతెలంగాణ- ధరూర్

జిల్లా ఎస్పీ కె. సృజన సూచన మేరకు డి. ఎస్పీ శ్రీ ఎస్. సి హెచ్ రంగ స్వామి పర్యవేక్షణలో గద్వాల్ సి.ఐ చంద్ర శేఖర్ అధ్వర్యంలో గద్వాల పట్టణ ఎస్సై రామ స్వామి, గద్వాల్ రూరల్ ఎస్సై ఆనంద్, ధరూర్ ఎస్సై శేఖర్ రెడ్డి, మల్దకల్ ఎస్సై అర్.శేఖర్ పోలీస్ సిబ్బంది తో కలిసి సోమవారం గద్వాల పట్టణంలోని పలు లాడ్జిలలో, రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ లలో మరియు అనుమానాస్పద వాహనాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సంధ్భంగా పలు లాడ్జిలలో తనిఖీలు చేపట్టే క్రమంలో అందులో ఉన్నవారి ఆధార్ కార్డు లు, ఇతర ఐడెంటిటీ కార్డులు వివరాలను వివరాలను పరిశీలించారు.

10న అంబేద్కర్ జన జాతర

నవతెలంగాణ -కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూఈ నేల10 తేదీన జిల్లా అంబేద్కర్ జన జాతర కార్యక్రమం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు .జిల్లాలోని దళిత సంఘాలు మేధావులు పాల్గొంటారని తెలిపారు మనువాద పాలకుల విధానాలతో అంబేద్కర్ ఆశయాలు సమాధి చేయబడుతున్నాయని దేశంలో మెజారిటీ ప్రజలను చదువు సంపదలకి ఆస్తులు ఆభరణాలకి దూరం చేసినా మనువాదం మానవాళి మనుగడకే పెను ప్రమాదమని అంబేద్కర్ పట్ల భక్తి పెరగటం కంటే అంబేద్కర్ భావజాలం విస్తరించడం నేటి అవసరం అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరాని వాడుగా చూడబడడం దేశం సిగ్గుతో తలదించుకోవలని ఆవేదన వ్యక్తం ప్రపంచమంతటా ఆయన కీర్తి ప్రతిష్టలు పెరుగుతున్నాయని ఈ దేశంలో మాత్రమే నేటికీ అంటరాని వాడిగా చూడబడుతున్నాడని చెప్పారు. ఆర్ఎస్ఎస్ మతోన్మాద మనువాద శక్తులు అంబేద్కర్ ఆలోచనలే కాదు అంబేద్కర్ విగ్రహాలను కూడా భరించలేకపోతున్నారని విమర్శించారు అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సర్కార్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మూడు వేల ఏండ్ల కిందటి మనుస్మృతిని తిరిగి ప్రవేశపెట్టడానికి కుట్రలు చేస్తుందన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ద్వారా అంబేద్కర్ కు నివాళులర్పించాలన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడల్లా రాజ్యాంగం రిజర్వేషన్లు రద్దు వంటి దుశ్చర్యలకు తెరలేపుతుందన్నారు అంబేద్కర్ విగ్రహాలే కాదు అంబేద్కర్ విధానాలు దేశానికి ప్రపంచానికి ఎంతో అవసరమని చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆయన మేధస్సును ఒక గ్రామంలో ఒక కులానికి పరిమితం చేయడం సరైనది కాదన్నారు. అంబేద్కర్ అందరివాడన్నారు .ఈ కార్యక్రమంలో కెవీపీఎస్ నాయకులు మధు, బుచ్చయ్య, రాములు ,కృష్ణ ,చంద్రయ్య, యాదయ్య, తదితరులు ఉన్నారు.

యువ సంఘర్షణ సభకు తరలిన నేతలు



నవ తెలంగాణ- వెల్దండ

సరూర్ నగర్ లో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొనే యువ సంఘర్షణ సభకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్ నేతృత్వంలో భారీగా తరలిన వాహన శ్రేణిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జోగయ్య,తాలుకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మధుసూధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ, యువ జన కాంగ్రెస్ నాయకులు ఎర్ర శ్రీను,ముదిగొండ రమేష్,తిరుపతి రెడ్డి,మల్లేష్ గౌడ్,కొమ్ము కృష్ణ,కొండల్ యాదవ్, లింగం, రామస్వామి,రాఘవేంద్ర గౌడ్,భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని ముష్టిపల్లి, మరికల్, పెద్దకారుపాముల, వెన్న చర్ల, చంద్రకల్, పెద్దకొత్తపల్లి గ్రామాల నుంచి హైదరాబాదులో జరుగుతున్న నిరుద్యోగ ఘర్షణ సభకు సోమవారం టి పి సి సి సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ,అభిమానులు భారీ సంఖ్యలో వాహనాలలో బయలుదేరారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు..



నవ తెలంగాణ- వెల్దండ

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను క్రమబద్ధకరించాలని 11 రోజులుగా నిరవధిక సమ్మె చేపట్టారు. సోమవారం పోచమ్మ గడ్డ సర్పంచ్ వరలక్ష్మి పంతుల నాయక్ ,నగర గడ్డ సర్పంచ్ దశరథ్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ లు కల్వకుర్తి లో నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వరలక్ష్మి పంతుల నాయక్ మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాలను కను బద్ధీకరించాలని కోరారు.వారి న్యాయమైన కోరికలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు పూర్తి సంఘీ భావం ప్రకటిస్తున్నానని అన్నారు. పంచాయతీ కార్యదర్శి లకు సర్పంచ్ వరలక్ష్మీ పంతుల నాయక్ 10,000 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్ నాయక్ శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవ తెలంగాణ- ఊట్కూర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఊట్కూర్ వారి ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జడ్పిటిసి అశోక్ గౌడ్ ఎంపీపీ లక్ష్మీనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సులోచనమ్మ, కంటి వెలుగు వైద్య అధికారి డాక్టర్ భవాని, ఆరోగ్య విస్తరణ అధికారి విజయ కుమార్, పర్యవేక్షకులు నరసింహులు , వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

నవతెలంగాణ

గద్వాల, నారాయణపేట

4

మంగళవారం 9 మే 2023

గ్రూప్ - 1 పరీక్ష కేంద్రాల పరిశీలన



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని గ్రూప్ - 1 పరీక్ష కేంద్రాలను సోమవారం అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ పరిశీలించారు. జిల్లా కేంద్రంలో 7 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించుటకు అన్ని విధాల సౌకర్యాలు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులతో కలిసి డంపింగ్ యార్డ్ పనులను పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేయాలని, హైదరాబాద్ రోడ్డులో ఏర్పాటు చేస్తున్న పార్కును మరియు వైకుంఠ దామం పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదనపు కలెక్టర్ తో పాటు మున్సిపల్ కమిషనర్ సునీత, డిటి నారాయణ, ఏ ఈ మహేష్, డిపిఒ కిరణ్, విద్యాశాఖ అధికారులు రాజేష్, యాదయ్య శెట్టి, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి మా వంతు కృషి చేస్తా



ధరూర్ : ప్రభుత్వానికి , ప్రజలకు మధ్యవారదిగా పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి మా వంతు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం జోగుళాంబ గద్వాల్ జిల్లా లోనీ అక్షయ బకెట్ హాల్ లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా మహా సభలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజల్వన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలపటం, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిలాగ పని చేస్తున్నారని, మీడియా అన్నది ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని, మేజిస్ట్రేట్ , ఎగ్జిక్యూటివ్ , జూడిసియల్ అనే మూడు స్తంభాలుగాఉంటే మీడియా నాలుగవ స్తంభంగా ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు.మీడియా విలకురులకు ఎటువంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తామని తెలియజేశారు. జిల్లా స్థాయిలో నియోజకవర్గస్థాయిలో, మండల స్థాయిలో ఉండే జర్నలిస్టులు వారి అనుభవం కలిగిన సర్టిఫికెట్లు తీసుకొని కమిటీ ద్వారా అక్రిడిటేషన్ కార్డ్స్ , హెల్త్ కార్డ్స్ , బస్సు పాస్ లను జారి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో టీయుడబ్లూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ,కార్యవర్గ సభ్యులు గుడి పల్లి శ్రీనివాసులు, వెంకటేశ్వర్ రావు, రవీందర్, జిల్లా కార్యదర్శి శ్యాం, మహబూబ్ నగర్, నగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల్ జిల్లాల, పత్రిక విలేకరులు, తదితరులు

భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతిపౌరుడికి ఉచితంగా అందించాలి

నవ తెలంగాణ- ఊట్కూర్

భారత రాజ్యాంగ గ్రంధాన్ని ప్రతి పౌరుడికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాలని ధర్మ సమాజ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రమైన ఉట్కూర్ లోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ధర్మసమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగం అలాంటి గ్రంథం పట్ల నూటికి 90శాతం ప్రజలకు అవగాహనలేకనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమై పోతుందన్నారు. దీనివల్ల ప్రజా జీవితం అన్ని రంగాల్లో అభివృద్ధి లేక అధోగతి పాలవుతున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా సామాన్య ప్రజలు అవకాశంలో అంతస్తులో ముందడుగు వేసి ప్రధాన స్రవంతిలో కలవడానికి ప్రజలందరికీ భారత రాజ్యాంగం పై అవగాహన అవసరం ఉందని అందుకే దేశ పౌరులందరికీ భారత రాజ్యాంగం గ్రంధం ఉచితంగా పంపిణీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వారు డిమాండ్ చేశారు. ఊట్కూరు తహసిల్దార్ కి ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో విజ్ఞాన పత్రం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్కూర్ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ మహారాజ్ ,ధర్మసమాజ్ పార్టీ ఉమ్మడి మాగనూరు మండల కోఆర్డినేటర్ దశరథ్ ,మహారాజ్ ఊట్కూర్ ధర్మ సమాజ్ పార్టీ మండల నాయకులు వేణు మహారాజ్ కృష్ణ మహారాజ్ ,నర్సింహ మహారాజ్ ,జాషువా మహారాజ్ ,నవీన్ మహారాజ్ ,అంజి మహారాజ్ ,జనార్దన్ మహారాజ్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలిలని భారతీయ కిసాన్ సంగ్ నాయకులు అన్నారు. పేట జిల్లా పౌర సరఫరాల శాఖ డిఎం హథిరాం కు రైతులతో కలిసి భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాల వలన రైతులు వేసిన పంటలు నష్టపోవడం జరిగిందని ధాన్యం తడిసిందని ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతులు నష్టపోతారని అప్పుల లో చిక్కుకుంటారని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో తేమశాతం ఉంటేనే కొనుగోలు చేస్తామని అంటున్నారు అలాంటి షరతులు లేకుండా తడిసిన వరి ధాన్యాన్ని రైతుల ద్వారా కొనుగోలు చేయాలని రైతాంగం పరంగా మేము డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రభు మిస్కిన్, రమేష్, గంటనోళ్ల గోపాల్ యాదవ్, చంద్రు మరియు రైతులు పాల్గొన్నారు.

10న రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో సోమవారము కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. కోటకొండ మండల సాధన సమితి నాయకులు బలరాం, బి.యాదగిరి, కె. శ్రీనివాసులు, రాజు మాట్లాడుతూ ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కోటకొండ ను మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు, కొత్త మండలాలూ ఏర్పాటు చేశారని అప్పుడు కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రభుత్వం ప్రకటిస్తుందని గ్రామ ప్రజలు ఎంతో ఆశించారు కానీ ప్రకటించలేదు. నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామం అత్యంత పెద్ద గ్రామమును మండల కేంద్రంగా ప్రకటించాలని ఈనెల 10వ తేదీన రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మండలాల్లో పునర్విభజన 2017 నుండి ఇంతవరకు కోటకొండ ను మండలం గా ప్రకటించాలని ఎన్నో దరఖాస్తులను సంబంధిత అధికారులకు ప్రజాప్రతినిధులకు అందించారని, అధికారులపై ప్రజాప్రతినిధులపై ఎంతో ఆశతో ఉన్న గ్రామ ప్రజలు నిరాశకు గురయ్యారని అన్నారు. ఇకనైనా గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా కోటకొండ ను మండల కేంద్రంగా ప్రకటించే వరకు కోటకొండ గ్రామంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి నాయకులు చెన్నప్ప, వెంకట రాములు, ఎదురింటి నర్సింలు, ప్రతాప్, ఇస్మాయిల్, రవి, మండల సాధన సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- కృష్ణ

మండల సర్వసభ్య సమావేశం ప్రజా ప్రతినిధులు ఎవరు కూడా సమస్యల గురించి ప్రస్తావించకపోవడంతో సమావేశం ముగిసింది. మండల ఎంపీపీ పూర్ణిమ పాటిల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో శ్రీనివాసులు సోమవారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. 13 మంది సర్పంచులకు గాని ఐదుగురు 7 మంది ఎంపీటీసీలకు గాను ముగ్గురు హాజరు కాగా సమావేశం ప్రారంభమయ్యాక కూడా ప్రజాప్రతినిధులు రాక కొనసాగింది, పలు శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు, వ్యవసాయ శాఖ అధికారి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ మండలంలోని దాదాపు 43 వేల మంది రైతుల ఈ కేవైసీ పూర్తి చేసేమన్నారుమరియు ఆయా గ్రామాల్లో 6 వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. సమావేశంలో మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా రావని ఎక్కడ పనిలు అక్కడే ఆగావని సర్పంచ్ లక్ష్మీనారాయణ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిని దృష్టిలో పెట్టుకొని మండలంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు సరి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వై రమేష్, జడ్పిటిసి అంజనమ్మ పాటిల్, సర్పంచుల మండల అధ్యక్షులు వై శివప్ప రామకృష్ణదని, రాధా మహదేవ్, సావిత్రమ్మ రమేష్, ఎంపిటిసి శారదా నాగప్ప, కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్, ఎంపీఓ విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజావాణి పిర్యాదులను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ -ధరూర్

ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు, తహశిల్దార్ లను ఆదేశించారు.సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ద్వారా 86 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ఆసరా పెన్షన్ కు సంబంధించి 3 దరకాస్తులు , భూ సమస్యల పై 78 దరకాస్తులు , భూ సర్వే కు సంబంధించి 3 దరకాస్తులు , ఇతర సమస్యలపై 2 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మీ సేవలో సక్సేషన్ కింద దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తుదారుడికి వివరించారు. పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై పిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తహశిల్దార్ లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో లో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డిఓ రాములు , ఏ ఓ యాదగిరి , సుపరింటెన్డేంట్ రాజు ,మదన్ మోహన్ ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ వెబ్ పోర్టల్ ప్రారంభం



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

పేట జిల్లాలోని వయోవృద్ధులను ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ప్రభుత్వం వయో వృద్ధులకు అండగా ఉంటుందని అన్నారు. వయోవృద్ధులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆన్లైన్ వెబ్ పోర్టల్ ను సోమవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష తన ఛాంబర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాగోగులు చూసే బాధ్యత కన్నా బిడ్డలపై ఉందని కలెక్టర్ అన్నారు. తల్లిదండ్రుల పోషణను నిర్లక్ష్యం చేసే పిల్లలపై ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. తల్లిదండ్రుల పేరు మీద ఉన్న ఆస్తులను పిల్లలు తమ పేరు మీద అక్రమంగా మార్చుకుని ఆ పిమ్మట తల్లిదండ్రులను పట్టించుకోని ఎడల అలాంటి బిడ్డలపై కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నేతృత్వంలో ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇబ్బందుల్లో ఉన్న వయోవృద్ధులు నేరుగా ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. లేని యెడల ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో వైరుధ్యుల ఆశ్రమం కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇబ్బందుల్లో ఉన్న వయోవృద్ధులు తమ యొక్క సమాచారం ఇచ్చినట్లయితే సిబ్బంది నేరుగా వారిని సంప్రదించి ఆశ్రమం మనకు తరలిస్తారని తెలిపారు. ఇందుకోసం టోల్ ఫ్రీ నెంబర్ 1 4 5 6 7 కు కాల్ చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి వేణుగోపాల్, ఎఫ్ ఆర్ ఓ సాయి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కుల పై దాడిని సంఘటితంగా తిప్పికొట్టాలి : సీఐటీయూ

నవతెలంగాణ- ధరూర్

కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న కార్మిక హక్కుల పై దాడిని సంఘటితంగా తిప్పికొట్టాలి సిఐటియు జిల్లా కార్యదర్శి వి వి నరసింహ మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా ఒకటి నుంచి ఏడు వరకు జోగులాంబ గద్వాల జిల్లాలో సిఐటియు కార్మిక అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో క్రీడలు మరియు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా ఈరోజు టిఎన్జీవో హాలు నందు గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి వి వి నరసింహ మాట్లాడుతూ మే 1 కష్టజీవుల పండుగ శ్రమజీవులు పరిరక్షణ కొరకు పని గంటలు భద్రత కోసం విరోచితమైన పోరాటం చేసి సాధించుకున్న రోజు అని తెలిపారు. దీని కార్మిక వర్గం ఆటపాటలతో పాటు ఈరోజు దేశంలో కొన్ని విచ్ఛిన్నకర శక్తులు సంస్కృతిని సాంప్రదాయాలను రాజకీయాలకు జోడించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. దీని కార్మిక వర్గంలోకి వాస్తవాలను తీసుకెళ్లడం కోసం ఈ సాంస్కృతిక క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. హత్యలు అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని మహిళల అభద్రత భావంతో బతుకుతున్నారని దీని ప్రజలందరు గమనించి దేశాన్ని దేశ సంపదను కాపాడుకోవడానికి కార్మిక వర్గం ఐక్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా కోశాధికారి బి రాములు, జిల్లా సహాయ కార్యదర్శి డ్యామ్ అంజి, శ్రీను, తిమ్మప్ప, వెంకటేశు, లక్ష్మి తులసి, రాధమ్మ లక్ష్మన్న ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వీవో ఏలకు కనీస వేతనం రూ. 26 వేలివ్వాలి



నవతెలంగాణ -ధరూర్

వీవో ఏలకు కనీస వేతనం రూ. 26 వేలివ్వాలని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి వివో ఏ లు 22వ రోజు సమ్మెలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ కార్మిక సంఘాల నాయకులు వీఆర్ఏ సంఘం నుంచి రాములు ఆశా వర్కర్ల సంఘం నుంచి పద్మ అంగన్వాడి సంఘం నుండి మోహనమ్మ మున్సిపల్ కార్మికుల సంఘం నుండి ఘటన మహిళా సంఘాల అధ్యక్షులతో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి గత 22 రోజులుగా చేస్తున్న సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సంఘాల నాయకులు వివో ఏలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. సాధారణ మరియు ఆరోగ్య బీమ సౌకర్యాలు కల్పించాలని గుర్తించిన ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదేవిధంగా మహిళా సంఘాలకు వివిఎల్ఆర్ వెంటనే ఇవ్వాలని అభయా హస్తం డబ్బులు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివోఏ ల సంఘం జిల్లా అధ్యక్షులు డ్యాం అంజి వీఆర్ఏ ల సంఘం జిల్లా అధ్యక్షులు రాములు, సిఐటియు జిల్లా కార్యదర్శి వి వి నరసింహ, శ్రీను తిమ్మప్ప ,రాధమ్మ, తులసి, వెంకటేష్ ,మహిళా సంఘం సభ్యులు ఉన్నారు.

పత్తి పంటకు పంటకువెంటనే పేమెంట్ చెల్లించాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్



నవతెలంగాణ- ధరూర్

పత్తి పంటకు పంటకువెంటనే పేమెంట్ చెల్లించాలని ఫెయిల్ అయిన విత్తనపత్తి వివరాలను కంపెనీలు రైతులకు అందించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల 2022-23 విత్తన పత్తికి సంబంధించిన పేమెంట్ ను ఆయా కంపెనీలు ఇచ్చిన కూడా ,ఇప్పటిదాకా ఆర్గనైజర్లు రైతులకి ఇవ్వడం లేదని,పంట పండించిన కాలం నుంచి పేమెంటు ఇచ్చేవరకు సంవత్సరం వరకు చెల్లించకుండగా,కంపెనీలు ఇచ్చిన అడ్వాన్సు పై సంవత్సరం వరకు వడ్డీలు మోపుతుందన్నారు. రైతులను దోపిడీకి గురి చేస్తున్నటువంటి ఆర్గనైజర్లపై వ్యవసాయ శాఖ అధికారులు, కలెక్టర్ గారు తగిన చర్య తీసుకోవాలని కోరారు. రైతులు ఏ పంటను పండించిన ఆరు నెలల లోపల పేమెంట్ వస్తే,ఒక విత్తనపత్తి విషయంలో సంవత్సరం వరకు పేమెంట్ ను రైతులకు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని డిసెంబర్లో ఆర్గనైజర్ల చేతికి పంటను ఇచ్చిన తదనంతరం జి.ఓ.టి పరీక్షలు నిర్వహించడానికి 80 నుంచి 90 రోజుల లోపు సమయం పడితే మరి ఎందుకు జూలై దాకా పేమెంట్లు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు.కాబట్టి విత్తన పత్తి రైతులకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ మొదటి వారంలోగా పేమెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఫెయిల్ అయిన విత్తనపత్తికి రీ శాంపుల్ నిర్వహించాలని,ఫెయిల్ అయిన విత్తన పత్తి విషయంలో పారదర్శకత ఉండాలని ఫెయిల్ అయిన వివరాలను ఆయా కంపెనీలు నేరుగా రైతుకి తెలియజేయడమే కాకుండా అవసరమైతే ఆయా కంపెనీలు నేరుగా రైతులను విత్తన పత్తి శాంపుల్ నిర్వహించే కంపెనీల ప్లాంట్లకు తీసుకెళ్లి చూపించాలని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు కూడా శాంపిల్ ప్యాకెట్లను శాంపిల్ చిట్టీలను భద్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు కార్యదర్శి లవన్న,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు నాయకులు మునేప్ప,గోపాల్, జగదీష్,మీసాల కృష్ణన్న లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత బిజెపిప్రభుత్వాన్ని గద్దె దించుదాం

- మహిళ రెజ్లర్లు, ఆధాని, సైనికుల మరణాల గురించి మాట్లాడని ప్రధాని కేరళ ఫైల్స్ గురించి మాట్లాడటం సిగ్గుచేటు.
- సీపీఐ జిల్లాకార్యదర్శి బి ఆంజనేయులు



నవతెలంగాణ- ధరూర్

మోసపూరిత బిజెపిప్రభుత్వాన్ని గద్దె దించుదామని సీపీఐ జిల్లాకార్యదర్శి బి ఆంజనేయులు అన్నారు. బీజేపీకి హఠావ్ దేశ్ కో బచావ్ అనే నినాదంతో సోమవారం నాడు సీపీఐ గద్వాల్ నియోజకవర్గం లో ఇంటింటికి సీపీఐ ప్రచార యాత్రలో భాగంగా కేటి దొడ్డి మండలంలో కేటి దొడ్డి,నందిన్నే అల్లపాడు తో పాటు ఇంకా వివిధ గ్రామాల్లో జాత కొనసాగు తున్నది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు మాట్లాడారు.ప్రజలు ప్రతిపక్షాలు తమ సమస్యలను వివిధ రూపాల్లో చెబుతుంటే పట్టించుకోని మోడీ ఎన్నికల్లో గెలవడానికి మతాల గురించి మాత్రం మాట్లాడుతారని,ఒక ప్రధాని స్థాయి ఉన్న వ్యక్తి ప్రజల మధ్య సఖ్యత పెంచాల్సింది పోయి విద్వేషం కల్గించే అంశాలను ఎన్నికల లబ్ది కొరకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటన్నారు. పుల్వామా సైనికుల మృతి పై వ్యక్తమయిన అభిప్రాయాలను మాట్లాడని మోడీ నేడు కేరళ స్టోరీ గురించి మాట్లాడటం ప్రధాని హుందాతనాన్ని దిగదార్చరన్నారు. దేశంలో ప్రజలు పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం,పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ సిలిండర్ ధరల వల్ల బాధపడుతుంటే అవేమి పట్టించుకోకుండ ఎన్నికల్లో మతాన్ని వాడుకోవటం ఇప్పటి వరకు పనిచేసిన ప్రధానులో మోడీ ప్రదముడు అని అన్నారు. దేశానికి పతకాలు తెచ్చిన రెజ్లర్లు గత కొద్దిరోజులుగా నిరసన వ్యక్తం చేస్తుంటే దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుంటే పట్టించుకోవట్లేదు, తన మిత్రుడైన ఆధాని గురించి నోరు విప్పడు ఇవి ప్రధానికి సమస్యలుగా కనిపించట్లేదని కేవలం ఎన్నికల్లో గెలవడమే అసలు పనిగా పనిచేస్తున్నారని విమర్శించారు.ఇలాంటి ప్రధాని వల్ల మత సామరస్యం పెరగక పోగ మరింత మత విద్వేషం పెరుగుతున్నదని కావున ఇలాంటి ప్రధానిని ఇంటికి సాగనంపడనికి సీపీఐ పనిచేస్తుందని అన్నారు. ఈరోజు మాల్దకల్ మండలంలో పెద్దపల్లి నుండి స్టార్ట్ అయిన జాత అమరవయ్, బిజ్వరం, ఉలిగాపల్లి, దసర్ పల్లి ధరూర్ మండలం బురెడ్డి పల్లి, కేటిదొడ్డి లోని అల్లపాడు నదిన్నే కేటి దొడ్డి ధరుర్ మీదుగా జాత కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జి జి రంగన్న, కేటి దొడ్డి మండల ఇంఛార్జి జంబయ్య,ధరూరు మండల ఇన్చార్జి కర్రెప్ప, బిఆర్ఎస్ జిల్లా నాయకులు వినోద్, జిల్లా సమితి సభ్యులు అశన్న, చెన్నయ్య , అయ్యన్న, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

విధులలో చేరని జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఉద్యోగం నుంచి తొలగింపు

నవతలంగాణ ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు 179 జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, రేపటి లోగా విధులలో చేరకుంటే వారిని ఉద్యోగాల నుంచి తొలగించ వలసి ఉంటుందని ప్రభుత్వ కార్యదర్శి శ్రీ సందీప్ కుమార్ సుల్తానియా నుంచి ఉత్తర్వులు వెలుపడ్డాయి. కావున జిల్లాలో పనిచేయుచున్న అందరూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రేపటిలోగా విధులలో జైన్ కావలసిందిగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రకటనలో కోరారు.

చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ

నవతలంగాణ ధరూర్

కర్ణాటక రాష్ట్రంలో 10వ తేదీన శాసనసభ ఎన్నికల జరగనున్న సందర్భంగా జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు నారాయణపేట మండల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన జలాల్పూర్, ఏక్లాస్పూర్ చెక్ పోస్టను ఆకస్మికంగా తనిఖీ చేసి చెక్ పోస్ట్ ల దగ్గర విధులు నిర్వర్తిస్తున్నటువంటి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కర్ణాటక రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా అక్కడి ఓటర్లను ప్రలోభ పెట్టడానికి వారిని ప్రభావం చేయడానికి డబ్బు, మద్యము, విలువైన వస్తువులు జిల్లా బార్డర్లో నుండి అక్రమంగా తరలించడానికి అవకాశం ఉన్నందున జిల్లా సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి రిజిస్టర్లో వాహనాల వివరాలను నమోదు చేయాలని తెలిపారు. కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న గ్రామాలపై కూడా పూర్తి నిగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల రోజున నకిలీ ఓటర్లను తరలించి ఓటు వేసే అవకాశం ఉన్నందున అలాంటి వారిపై కూడా పూర్తిగా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. చెక్ పోస్ట్ లో ఉన్న పోలీస్ అధికారులకు సిబ్బందికి సమయానికి భోజనం, నీళ్లు అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ తో పాటు నారాయణపేట సురేష్, చెక్ పోస్ట్ లో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

ఘనంగా కే ప్రశాంత్ కుమార్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- కృష్ణ

మక్తల్ నియోజకవర్గ నాయకుడు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని క్షిరాలింగేశ్వర మఠం ఆవరణంలో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, మొదటిగా క్షిరాలింగేశ్వర దేవాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేకును కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయనకు శాలువా పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సంతోష్ గౌడ్, నాయకులు నారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పది లక్షలతో చేగుంట గ్రామ అభివృద్ధి పనులు

నవతెలంగాణ- కృష్ణ

పది లక్షలతో చేగుంట గ్రామ అభివృద్ధి పనులను చేపడతామని మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వై శివప్ప తెలిపారు. సోమవారం సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేగుంట గ్రామ అభివృద్ధి కొరకు పది లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారని వివరించారు. గ్రామ సర్పంచ్ వై శివప్ప వినతి మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి గ్రామా అభివృద్ధికి కొరకు 10 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని పార్వతీ పరమేశ్వర దేవాలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి పరచాలని మరియు గ్రామంలోని నెలకొన్న సమస్యలు సిసి రోడ్డు, డ్రైనేజ్ త్రాగునీరు సమస్యలను పరిష్కరించాలని దాని కొరకు ఈ మొత్తాన్ని ఖర్చు చేస్తామని తెలిపారు. 10 లక్షల మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న మక్తల్ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డికి గ్రామ ప్రజలు రుణపడి ఉంటామని ఆయన ఈ సందర్భంగా పత్రిక సమావేశంలో తెలిపారు.

వీఓఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ -గట్టు

మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య భవన్ దగ్గర పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హాలీమ్ పాషా పాల్గొని వారికి మద్దతు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ వివోఏ ల డిమాండ్ లు ఎస్ ఇఆర్పి ఉద్యోగులుగా గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, ఎస్ ఇ ఆర్ పి నుంచి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు.

సివిల్ ఫిర్యాదులు కోర్ట్ ద్వారా పరిష్కరించుకోవాలి: ఎస్పీ

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజావాణి ప్రజలను ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 7 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఫిర్యాదు దారుల సమస్యలను ఎస్పీ సాధారణంగా విని వారి సమస్యలను చట్ట ప్రకారం గా పరిశీలిస్తామని తెలిపారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో ఎస్పీ వైర్లెస్ ద్వారా మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్లో పెట్టకుండా పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సూచించారు. ఫ్యామిలీ గొడవలకు సంబంధించిన బాధితులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. సైబర్ నేరాలకు మోసపోయినచో వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ -ఉండవల్లి

మానవపాడు మండల సర్వసభ సమావేశం పేరుకు మాత్రమే అన్న రీతిలో మండల సర్వసభ సమావేశం కొనసాగింది. మండల సమస్యలు పరిష్కరించడంలో గౌరవ ఎంపిటిసిలు సర్పంచులు సమస్యలు లేవనెత్తుకపోవడంతో హ్యాపీగా సమావేశం నిర్వహించారు. సోమవారం నాడు మండల పరిషత్ మానపాడు ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం అధికారులు నిర్వహించారు. మండలంలోని అధికారులు అజెండు అంశాలను చదివి వినిపించారు. మిషన్ భగీరథ నీళ్ల విద్యుత్తు స్తంభాలు గర్భిణీలకు కేసీఆర్ పౌష్టికాహారం పంపిణీ చేశారు. మండలంలోని పదిమంది గర్భిణీలకు కేసీఆర్ పౌష్టిక ఆహారం పంపిణీ రక్త అభివృద్ధి కోసం కిట్టు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు మండల ఉపాధ్యక్షులు సోమన్న గౌడ్ డిప్యూటీ తహసీల్దారు ధరణి షా ఆయా మండలాల్లోని అధికారులు ఎంపిటిసిలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.